
# Brochure/ Invitation of the Event






## కాళీపట్నం రామారావు సాహిత్యం - సమాలోచన

ప్రారంభ సదస్సు తేది : 13-05-2022 ఉ॥ 10 గం॥లకు

మొదటి సమావేశం - మ॥ 2-00 గం॥కు

అధ్యక్షులు : డా॥ తరపట్ల సత్యన్నారాయణ

భావనాలోకంలో బ్రతుక్కి అర్థం చెప్పిన స్నేహం
డా॥ ఎమ్. దేవేంద్ర కుమార్

తెలుగు కథా సాహిత్యానికి దిక్సూచి యజ్ఞం
శ్రీ టి. యోగేశ్వరరావు

ఆధునిక తెలుగు సాహిత్యంలో కాళీపట్నం రామారావు స్థానం
డా॥ పి. శ్రీనివాసులు

కారా కథల్లో స్త్రీ పాత్రలు
డా॥ జి. నాగశేషు

కారా - జీవధార
డా॥ పి. నాగరాజు

ఫలించిన సంకల్పం
శ్రీ బండారి ప్రేమ్‌కుమార్

రెండవ సమావేశం - మ॥ గం॥ 3-30 ని॥కు

అధ్యక్షులు : డా॥ చౌదరి తారకేశ్వరరావు

యజ్ఞం కథలో అప్పలరాముడి పాత్ర వైశిష్ట్యం
శ్రీ షేక్ షానాజ్ బేగం

యజ్ఞం - సమిధలవుతున్న శ్రమజీవులు
శ్రీ కె. గోవిందరావు

కాళీపట్నం రామారావు గారి కథలు - సాంఘిక అంశాలు
శ్రీమతి డి. లలితామేరి

కారా గారి కథల్లో ఫెమినిజం
శ్రీమతి పి. యామినీ అమ్మాజీ

కారా గారి కథలు కుటుంబ విలువలు
శ్రీమతి ఎస్. రజిత

దాహం తీరని "ఆర్తి"
యస్. లలిత

కారా మాష్టర్ కథలు - ప్రాంతీయ అస్థిత్వము
డా॥ దొర్లపూడి శివరామకృష్ణ

ప్రతీకల చిత్రం - భయం
డా॥ భమిడిపాటి గౌరీశంకర్

## కాళీపట్నం రామారావు సాహిత్యం - సమాలోచన

తేది : 14-05-2022 ది ఉ॥ 10 గం॥లకు

డా॥ కె. గీతామాధవి, తెలుగు భాషా సాంకేతిక నిపుణులు, ఆపిల్, యు.ఎస్.ఏ.

మూడవ సమావేశం - మ॥ 11-00 గం॥కు

అధ్యక్షులు : డా॥ కె. రత్నశేఖర్

కారా గారి కథలు సాంఘిక అంశాలు : శ్రీ జి. కృష్ణమోహన్
కథా మాస్టారు : శ్రీ జె. శరత్‌బాబు
కథలు సామాజిక దృష్టి : డా॥ ఎల్. కస్తూరి
కారా సాహిత్యం చైతన్య చంద్రికలు : డా॥ ఎస్. వసంతకుమారి
కాళీపట్నం రామారావు గారి కథలోపు సామాజిక సందేశం : డా॥ కె. సుధారాణి
యజ్ఞం కథ - పాత్రల పరిశీలన : డా॥ ఎమ్. లక్ష్మయ్య
అభిమానాలు నవలిక - ఒక పరిశీలన : డా॥ సిహెచ్. సావిత్రి

నాల్గవ సమావేశం - మ॥ 2-00 గం॥కు

అధ్యక్షులు : శ్రీ మరడాన శ్రీనివాసరావు

కథా - కారా : డా॥ జి. వెంకటేషు
కాసా సాహిత్యం సమాలోచన : డా॥ పి. ముకుందరావు
కారా సాహిత్యం - కథాంశం : డా॥ ఎస్.సి. సంజీవరెడ్డి
కారా సాహిత్యం - కథాంశం : శ్రీమతి పి. సుభాషిణి
అనురాగాల రాగమయి : శ్రీ ఎమ్. ప్రదీప్
కాళీపట్నం రామారావు గారి సాహిత్యంలో యజ్ఞం - పరిశీలన : కావేటి రంగనాయకులు
భయం కథ - సామాజిక విశ్లేషణ : శ్రీ తేలు వెంకటకుమారి

ఐదవ సమావేశం - మ॥ గం॥ 3-30 ని॥కు

అధ్యక్షులు : డా॥ కె.వి.యన్.డి.వరప్రసాద్

కాళీపట్నం రామారావు చైతన్య ప్రతీకలు : శ్రీమతి ఎమ్.రమాగీతాదేవి
కాళీపట్నం రామారావు - సామాజిక స్పృహ : శ్రీ కడియాల వెంకటరమణ
కారా సాహిత్యం - చావు కథ ఒక పరిశీలన : డా॥ చాగంటి నాగరాజేశ్వరి
కారా కథలలో కుటుంబ విలువలు : డా॥ వి. చక్రవర్తి
యజ్ఞం కథ - సమకాలీన సంబంధాలు : డా॥ బూర్గుల స్వరూప
కారావారి ఇల్లు కథ - సామాజిక అంశాలు : డా॥ ఎన్. భవాని
పలాయితుడు కథ - సామాజిక దృక్పథం : డా॥ సత్య గాయత్రి

సా॥ 5 గం॥లకు

**ముగింపు సదస్సు**

డా॥ పి. సురేఖ, ఛైర్మన్ & ప్రిన్సిపాల్, G.D.C. (M), శ్రీకాకుళం

డా॥ పి. వి.రమణ, కన్వీనర్, తెలుగు శాఖాధ్యక్షులు

డా॥ వై.పోలినాయుడు, IQAC కో-ఆర్డినేటర్

డా॥ జి.వి.యస్. జయపాలరావు, కో-ఆర్డినేటర్

డా॥ ఎస్. ఢిల్లీశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ

శ్రీ పి. నారాయణరావు, కో-కన్వీనర్

# GOVERNMENT DEGREE COLLEGE MEN), SRIKAKULAM
# EVENT ORGANIZED REPORT
# (20-20)

| | |
|---|---|
| **Name of Department** | Telugu |
| **Name of Event Organized** | Two day International webinar |
| **Title of the Event** | Kalipatnam ramarao sahityam-samalochana |
| **Date of Event Organized** | 13th & 14th May 2022 |
| **Name of the coordinator of the Event** | Dr. G.V.S. Jayapala Rao |
| **No. of Participant (Student +Staff)** | 221 |
| **Name of the Expert with designation** | Prof. V. Simmanna, Rtd. Professor in Telugu Andhra University |
| **Contact number & Address of the Expert** | 9440641617, M.V.P Colony, Visakhapatnam |
| **Objective of the Event** | కాళీపట్నం రామారావు సాహిత్యం - సమాలోచన సదస్సు ఉద్దేశ్యం.<br><br>ఆధునిక తెలుగు సాహిత్యంలో కథానికా రచయితగా లబ్దప్రతిష్టులై శ్రీకాకుళం ఖ్యాతిని దశదిశలా వ్యాప్తి చేసిన సాహితీ ప్రముఖులు శ్రీ కాళీపట్నం రామారావుగారు. కారా మాస్టారుగా కథల మాస్టారుగా ఖ్యాతిని గడించిన కారా గారు శ్రీకాకుళం జిల్లా పొందూరు గ్రామంలో 1924 నవంబర్ 9వ తేదీన భద్రమాంబ, పేర్రాజులకు జన్మించారు.<br><br>బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన మాస్టర్ గారు చిన్నతనం నుండి గ్రామీణ వాతావరణంలో పెరగడం కారణంగా గ్రామీణ సమాజానికి అత్యంత చేరువుగా పరిస్థితులు నిశిత పరిశీలన చేయడం మాస్టర్ గారికి అలవాటైంది. ఎస్ఎస్ఎల్సి పూర్తి చేసిన మాస్టారు 1948 నుండి 1979 వరకు |

| | |
|---|---|
| | సెయింట్ ఆంథోనీ స్కూల్లో లెక్కల మాస్టారుగా పనిచేసి ఉద్యోగ విరమణ చేశారు.<br><br>1943నుండి రచనా వ్యాసంగం ప్రారంభించిన కారా మాస్టారు జీవిత చరమాంకం వరకు కథా సాహిత్యానికి ఎనలేని సేవ చేశారు. యజ్ఞం  కథకు  కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారాలతో పాటు అనేక రాష్ట్రస్థాయి పురస్కారాలు మరియు జన పీఠ పురస్కారం మొదలైన అనేక పురస్కారాలను పొందడం కారాగారి ప్రతిభకు నిదర్శనం. కారా మాస్టారి రచనల్లో ప్రపంచీకరణ నేపథ్యం, గ్రామీణ వాతావరణం, సమకాలీన ఆర్థిక రాజకీయ సామాజిక విషయాలు కళ్ళకు కట్టినట్లు కనిపిస్తోంది.<br><br>తెలుగు నేల మీదనే కాకుండా ప్రపంచంలోనే సాహిత్య ప్రక్రియల్లో ఒకటైన కథా సాహిత్యానికి సంబంధించి కథానిలయం పేరుతో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం కారాగారికే చెల్లింది. కారా మాస్టారు ఏర్పాటుచేసిన కథానిలయం తెలుగు కథకు జీవం పోయడంతో పాటు సాహిత్య పరిశోధనలకు కేంద్రబిందువైంది. కథ కంచికి అనే నానుడిని తిరగరాస్తూ కథ కథానిలయానికి అనే విధంగా నేడు కథానిలయం సుస్థిరత పొందింది.దీనికంతటికీ మార్గదర్శి, కర్త, కర్మ ,క్రియ కారా మాస్టారు. అటువంటి కారా మాస్టారు సాహిత్యం పైన  "కాళీపట్నం రామారావు సాహిత్య - సమాలోచన" పేరుతో రెండు రోజుల అంతర్జాల అంతర్జాతీయ సదస్సు నిర్వహించడం ద్వారా కారా మాస్టారు సాహిత్యం విద్యార్థులకు, పరిశోధకులకు, సామాన్య ప్రజలతో పాటు దేశ విదేశాల్లో ఉన్న తెలుగు వారికి  తెలియజేసే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. |

| | |
|---|---|
| | |
| **Description of the event** | "కారా మాస్టారు సాహిత్యం పై అంతర్జాతీయ అంతర్జాల సదస్సు"<br><br>ప్రభుత్వ డిగ్రీ కళాశాల ( పురుషులు)శ్రీకాకుళం తెలుగు శాఖ వారు ఏర్పాటు చేసిన కాళీపట్నం రామారావు సాహిత్యం-సమాలోచనం అంతర్జాతీయ అంతర్జాల ప్రారంభ సమావేశం 13 మే ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంటన్నర వరకు జరిగింది. సదస్సు సమావేశానికి అధ్యక్షులుగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి సురేఖగారు వ్యవహరించారు. కారా మాస్టారు సాహిత్య లోకంలో శిఖరాగ్రానికి చేరిన ప్పటికీ వృత్తి రిత్యా వారు లెక్కల మాస్టారని  వారి అబ్బాయి ప్రసాద్ గారు తనకి గురువులని చెబుతూనే ఈ జిల్లా వాసిగా, ఈ ప్రాంతం నుండి అజరామరమైన సాహిత్య  సేవలందించడమే కాకుండా అంతర్జాతీయ ఖ్యాతిని పొందారని, ప్రత్యక్షంగా పరోక్షంగా కళాశాల అధ్యాపకులకు, విద్యార్థులకు పరిచయాలు ఉన్నాయని పేర్కొన్నారు. మా కళాశాలలో ఈ కార్యక్రమం ఏర్పాటు చాలా సంతోషంగా ఉందని కొనియాడారు. తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ పి వి రమణగారు మాట్లాడుతూ కాళీపట్నం రామారావుగారికి అంతర్జాతీయ స్థాయిలో వెబినార్ ఏర్పాటు చేయడం మా అదృష్టమని, రాష్ట్ర వ్యాప్తంగా  దేశ వ్యాప్తంగానే కాకుండా అంతర్జాతీయంగా వారు చేసిన సాహిత్య సేవ చర్చించ తగినవి అని భావించి ఈ సదస్సును ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. కవులు వక్తలు దీంట్లో అందరూ పాల్గొని ఈ సదస్సు లక్ష్యాన్ని పరిపూర్ణం చేస్తారని ఆశిస్తున్నామన్నారు. |

ప్రముఖ రచయిత, కేంద్ర సాహిత్య అకాడమీ సలహా మండలి సభ్యులు అట్టాడ అప్పలనాయుడు మాట్లాడుతూ కారా మాస్టారు సిద్ధాంతాలకు కట్టుబడి జీవించిన వ్యక్తని, సొంత ఆదాయంతోనే జీవిత మనుగడ సాగించారని, సొంత కృషితోనే మనిషికి పేరుప్రఖ్యాతులు రావాలని నమ్మిన వ్యక్తని అన్నారు. వ్యక్తిత్వం మహోన్నతమైనదని పేర్కొన్నారు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్ర విశ్వవిద్యాలయం విశ్రాంతాచార్యులు వెలమల సిమ్మన్నగారు మాట్లాడుతూ కారా మాస్టారుగారి కథల్లో నిమ్న జాతుల జీవితాలకు సంబంధించిన అనేక అంశాలు ఉంటాయని వారిని సామాజిక చైతన్యం దిశగా నడిపే విధంగా ఔచిత్యంతో కూడిన సాహిత్యం సృష్టించారని పేర్కొన్నారు.నా బ్రతుకు కూడా నన్ను బ్రతికనీయకుండా చేసిన సమాజాన్ని ప్రశ్నించకుండా ఎలా ఉండగలుగుతాం అని కారా మాస్టారు అన్నారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యంవారు కాళీపట్నం రామారావుగారి ప్రధమ పుత్రులు సుబ్బారావు గారిని, మరియు కథానిలయం నిర్వాహక సంఘ సభ్యులు దాసరి రామచంద్రరావుగారిని సన్మానించారు.


తదనంతరం కాళీపట్నం రామారావు సాహిత్య సమాలోచనం పై వివిధ ప్రాంతాల నుండి రాష్ట్రాల నుండి వచ్చిన రచనల యొక్క పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగింది. అంతర్జాల వేదికగా తోటకూర ప్రసాద్ గారు మాజీ తానా అధ్యక్షుడు మాట్లాడుతూ కారా మాస్టారు రెండవ తరానికి చెందిన కథకులని, వారు ఏర్పాటు చేసిన కథానిలయాన్ని బ్రతికించడం మనందరి బాధ్యతని పేర్కొన్నారు. సినీగేయ రచయిత భువనచంద్రగారు మాట్లాడుతూ కారా మాష్టారు

| | |
|---|---|
| | రచనలు తన చుట్టూ ఉన్న సామాజిక అంశాలైనప్పటికీ సమస్యల పరిష్కారానికి ఆయన కథనం చిరస్థాయిగా మిగులుతుందని తెలియజేశారు. అంతర్జాతీయ తెలుగు సంఘం నిర్వాహకురాలు మంగిపూడి రాధిక మాట్లాడుతూ కారా మాస్టారు శ్రీకాకుళం ప్రాంతానికి పరిమితం కారని ప్రపంచవ్యాప్తంగా తెలుగువారందరి హృదయాల్లో నిలుస్తారని పేర్కొన్నారు.<br><br>రెండో రోజు కార్యక్రమంలో భాగంగా ఉదయం 10 గంటలకు ప్రముఖ కవయిత్రి, పత్రిక సంపాదకురాలు, రచయిత్రి కె వరలక్ష్మిగారి కుమార్తె శ్రీమతి డాక్టర్ గీతా దేవి కాలిఫోర్నియా నుంచి మాట్లాడుతూ కారా మాస్టారు కథలు రాయటమే కాకుండా కథలు ఎలా రాస్తారు, సులభమైన పద్ధతులు ఏమిటి, రాయడంలో మెలకువులు గురించిన వ్యాసాలును కూడా రాశారని పేర్కొన్నారు. యువ తరానికి చెందిన కథకులకు ఈ వ్యాసాలు ఎంతో అవసరమని చెప్పినారు. ఢిల్లీ విశ్వవిద్యాలయం నుండి డాక్టర్ గంపా వెంకట రామయ్యగారు మాట్లాడుతూ కారా మాస్టారు ఎందరో వర్ధమాన రచయితలకు ఆదర్శప్రాయుడని, వారి రచనలు చిరస్మరణీయగా ఉంటాయని తెలిపినారు.ప్రముఖ పాత్రికేయులు జంద్యాల శరత్ బాబు మాట్లాడుతూ కారా మాస్టారు సాహిత్యం అన్ని వర్గాల వారిని అలరిస్తుందన్నారు. డాక్టర్ జైపాలరావు మాట్లాడుతూ సమాజాన్ని విశ్లేషించిన తీరు, కథా వస్తువుగా చేసుకొని ఆయన రాసిన కథలు చిరకాలం నిలుస్తాయని తెలియజేశారు. జీవిత దృక్పథంతో పాటు, ప్రాపంచిక దృక్పథంతో రచనలు వెలువడాలని కారా మాస్టర్ పేర్కొన్నారని గుర్తు చేశారు.<br><br>ఐదు సమావేశాలు జరిపామని ఒక్కొక్క సమావేశానికి ఏడుగురు అధ్యాపకులు చొప్పున వారి వారి |

| | |
|---|---|
| | పరిశోధన పత్రాలు సమర్పించారని,సమావేశాలకు అధ్యక్షులుగా, డాక్టర్ తర్లపాడు సత్యనారాయణ, డాక్టర్ చౌదరి తారకేశ్వర రావు, డాక్టర్ కే రత్న శేఖర్, యం శ్రీనివాసరావు, డాక్టర్ కెవిఎనడి వరప్రసాద్ లు పనిచేసి అంతర్జాతీయ సదస్సును విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నారని సభ నిర్వహణ కన్వీనర్ డాక్టర్ పి వి రమణ తెలిపారు.<br><br>ప్రిన్సిపాల్ డాక్టర్ పి సురేఖ అధ్యక్షతన ఈ రెండు రోజులు సభ విజయవంతం అయినందుకు చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడడంతో నిర్వాహకుల ఉద్దేశ్యం నెరవేరిందని,విశ్వవ్యాప్తంగా కాళీపట్నం రామారావుగారి రచనలు, వారందించిన స్ఫూర్తి చర్చకు రావాలన్న ఆశయం నెరవేరిందని ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఢిల్లీశ్వరరావు పేర్కొన్నారు. కారా మాస్టారు సాహిత్యం సదస్సుకు ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల నుండి సుమారు 60 పరిశోధనా పత్రాలు రావడం కారా మాస్టారు సాహిత్యానికి దక్కిన గౌరవంగా భావించి వాటన్నింటినీ పుస్తకం రూపంలో ముద్రిస్తామని నిర్వాహక వర్గం పేర్కొన్నారు.ముగింపు సమావేశానికి తెలుగు విభాగాధిపతి డాక్టర్ పి వి రమణ, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ పోలినాయుడు, జెకేసి కోఆర్డినేటర్ డాక్టర్ పైడితల్లి, పి నారాయణరావు, డాక్టర్ యస్ రామక్రిష్ణ, బి మోహన్ రావు, రవిబాబులు పాల్గొన్నారు. |
| **Outcome of the Event** | కాళీపట్నం రామారావు సాహిత్యం సమాలోచన రెండు రోజుల అంతర్జాతీయ అంతర్జాల సదస్సు ఏర్పాటు చేయడం ద్వారా ఉభయ రాష్ట్రాల్లో ఉన్న తెలుగు సాహితీ ప్రియులతోపాటు దేశ విదేశాల్లో ఉన్న సాహితీప్రియులకు |

| | |
|---|---|
| | కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీతైన మాస్టారి సాహిత్య రచన, సాహిత్య సేవ మరియు వ్యక్తిత్వం అందరికీ తెలియజేయడం జరిగింది. ఈ సదస్సులో సుమారు 60 మంది పరిశోధకులు, అధ్యాపకులు మరియు ఆచార్యులు మాస్టారు సాహిత్యంపై పరిశోధన పత్రాలను సమర్పించడం జరిగింది. పరిశోధన పత్రాలు సమర్పించడం మూలంగా కళాశాల విద్యార్థులకు కాళీపట్నం రామారావుగారి కథలు మరియు రచనలోని అనేక విషయాలు తెలిసి రావడం జరిగింది. మార్క్సిస్టు భావజాలం, గ్రామీణ జీవన చిత్రణ, ప్రపంచీకరణ పోకడలు, మానవ సంబంధాలు, రైతుల కష్టనష్టాలను వస్తువుగా వెలువడిన కారా సాహిత్యంపై పరిశోధకులు మరియు అతిథులు ఉపన్యాసాలు విద్యార్థులకు నూతన ఆలోచనలు కలిగించింది. ఈ సదస్సు నిర్వహణ ద్వారా మాస్టారు సాహిత్యం దశదిశలా ప్రపంచవ్యాప్తంగా వ్యాప్తి చేయడం జరిగిందని కారా మాస్టారు కుటుంబ సభ్యులతో పాటు సాహితీ ప్రముఖులు అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉందని పలువురు పాఠకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. |

**GOVERNMENT DEGREE COLLEGE MEN), SRIKAKULAM**
**EVENT PHOTO GALLERY**
**(2021-2022)**







ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు), శ్రీకాకుళం
అంతర్జాల అంతర్జాతీయ సదస్సు
SRIKAKULAM
8V5Q+HJC, Shanti Nagar Colony, Balaga, Srikakulam, Andhra Pradesh 532001, India
Lat: N 18°18'31.94352 Date: 13/05/2022
Lon: E 83°53'20.64624 Time: 10:33 AM
32.17°C
© OpenStreetMap


ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు), శ్రీకాకుళం
Reaccredited by NAAC with B++ Grade of 2.90 CGPA


ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు), శ్రీకాకుళం
అంతర్జాల అంతర్జాతీయ సదస్సు
2022 మే 13, 14 తేదీలు
GPS Map Camera
Srikakulam, Andhra Pradesh, India
8V5Q+HJC, Shanti Nagar Colony, Balaga, Srikakulam, Andhra Pradesh 532001, India


ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు), శ్రీకాకుళం
Reaccredited by NAAC with B++ Grade of 2.90 CGPA
అంతర్జాల అంతర్జాతీయ సదస్సు
2022 మే 13, 14 తేదీలు
ACCREDITED B++ BY NAAC
SRIKAKULAM



ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు), శ్రీకాకుళం
Reaccredited by NAAC with B++ Grade of 2.90 CGPA
అంతర్జాల అంతర్జాతీయ సదస్సు
2022 మే 13, 14 తేదీలు



GPS Map Camera
Srikakulam, Andhra Pradesh, India
8V4Q+55R, Srikakulam, Andhra Pradesh 532001, India
Lat 18.306417°
Long 83.887553°
13/05/22 12:03 PM
Google






ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు), శ్రీకాకుళం


Dr PALLA KRISHNA
jayapal gvs
P
P Narayanarao
MANJURI LAKSHMAIAH
Dr Geeta Madhavi Kala
You
10:01 AM
hmi-eqpw-dwr









**(20 -20 )**

| | |
|---|---|
| Name of the event | Two day International webinar |
| Department | Telugu |
| Date | 13 & 14 May 2022 |
| Name of student | S. Sai Jagadish |
| Class | IIIrd T.E.P |

| | |
|---|---|
| Mobile no. | 8074818282 |

1. Did the event fulfil  it's objectives?

   ✔ Yes/ No

2. How useful was the event for you? (0 being Not useful and 5 Most useful)

| 0 | 1 | 2 | 3 | 4 | ✔ 5 |
|---|---|---|---|---|---|

3. Rate the overall success of the event (0 being Not useful and 5 Most useful)

| 0 | 1 | 2 | 3 | 4 | ✔ 5 |
|---|---|---|---|---|---|

4. List the key takeaway points from the events.

**1. కాళీపట్నం రామారావు సాహిత్య సమాలోచన కార్యక్రమం సాహిత్యంపై మక్కువను ఏర్పాటు చేసింది.**

**2. ఈ వెబినర్ ద్వారా కారా మాస్టారు కథలకు సంబంధించి తెలుసుకున్నాం.**

**3. కాళీపట్నం రామారావుగారు కేంద్ర సాహిత్య అకాడమీ గ్రహీత అని తెలుసుకున్నాను.**

5. Suggestions if any

**1. అంతర్జాతీయ అంతర్జాల సదస్సు నాకు ఎంతో ఉపయుక్తంగా ఉంది.**

**2. ఎన్నో సాహిత్య విషయాలను ఈ కార్యక్రమం ద్వారా నేర్చుకున్నాను.**

**3. ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని జరిపిస్తే మాలాంటి విద్యార్థులకు ఉపయుక్తంగా ఉంటుందని భావిస్తున్నాను.**

# GOVERNMENT DEGREE COLLEGE MEN), SRIKAKULAM
# EVENT FEEDBACK REPORT
# (20   -20    )

| | |
|---|---|
| Name of the event | Two day International webinar |
| Department | Telugu |
| Date | 13 & 14 May 2022 |
| Name of student | D. Vasu |

| | |
|---|---|
| Class | IInd T.E.P |
| Mobile no. | 9573081739 |

6. Did the event fulfil it’s objectives?

   ✔ Yes/ No

7. How useful was the event for you? (0 being Not useful and 5 Most useful)

| | | | | | |
|---|---|---|---|---|---|
| 0 | 1 | 2 | 3 | 4 | ✔ 5 |

8. Rate the overall success of the event (0 being Not useful and 5 Most useful)

| | | | | | |
|---|---|---|---|---|---|
| 0 | 1 | 2 | 3 | 4 | ✔ 5 |

9. List the key takeaway points from the events.

- **యజ్ఞం అనే కదా ప్రపంచీకరణ నేపథ్యంలో తో దళితుల జీవన స్థితిగతులను తెలియజేసే ఈ రచన అని తెలుసుకున్నాను.**
- **శ్రీకాకుళంలో లో కథ నిలయం అనే సాహిత్య గ్రంథాలయాన్ని కాళీపట్నం రామారావుగారు స్థాపించారని తెలుసుకున్నాను.**
- **కథారచన ఎలా చేయాలి, ఎటువంటివి మంచి కథలు అనే విషయాన్ని నేర్చుకున్నాను.**

10. Suggestions if any
    - **నిర్వహణ చాలా బాగుంది.**
    - **కార్యక్రమాల క్రమ పద్ధతి అద్భుతంగా ఉంది.**
    - **ప్రముఖులచే ఉపన్యాసం ఏర్పాటు మాకెంతో విజ్ఞానాన్ని అందించింది**

# GOVERNMENT DEGREE COLLEGE MEN), SRIKAKULAM
# EVENT FEEDBACK REPORT
# (20 -20 )

| | |
|---|---|
| Name of the event | Two day International webinar |
| Department | Telugu |
| Date | 13 & 14 May 2022 |

| | |
|---|---|
| Name of student | K. Sravanai |
| Class | Ist T.E.P |
| Mobile no. | 9392140350 |

11. Did the event fulfil  it’s objectives?

✔ Yes/ No

12. How useful was the event for you? (0 being Not useful and 5 Most useful)

| | | | | | |
|---|---|---|---|---|---|
| 0 | 1 | 2 | 3 | 4 | ✔ 5 |

13. Rate the overall success of the event (0 being Not useful and 5 Most useful)

| | | | | | |
|---|---|---|---|---|---|
| 0 | 1 | 2 | 3 | 4 | ✔ 5 |

14. List the key takeaway points from the events.

- **ఈ అంతర్జాతీయ అంతర్జాల సదస్సు ద్వారా భయం కథానిక గురించి తెలుసుకున్నాను.**
- **చావు కథలో దళితుల జీవన స్థితిగతులు ఎలా పేర్కొన్నారనేది ముఖ్యఅతిథి మాటల్లో తెలుసుకున్నాను.**
- **కాళీపట్నం రామారావుగారి నిబద్ధత ఎంత గొప్పగా ఉంటుందో అట్టాడ అప్పలనాయుడుగారి మాటల్లో తెలుసుకున్నాను.**
- **కుట్ర కథలో భారతదేశ ఆర్థిక ప్రణాళికలు రూపకల్పనలో అవకతవకలు , సామాన్యుల స్థితిగతులు, ఆర్థిక విధానానికి సంబంధించిన విషయాలను యొక్తలు మాట్లాడగా తెలుసుకున్నాను.**

15. Suggestions if any

- **ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని జరిపిస్తే మాలాంటి విద్యార్థులకు ఉపయుక్తంగా ఉంటుందని భావిస్తున్నాను.**
- **ఇటువంటి సదస్సులు మరిన్ని ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నాను.**